ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.25.12.24 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ కర్ ఈ రోజు మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికిలో కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు.
2. ప్రభుత్వ పథకాల్లో దళిత, గిరిజన క్రైస్తవులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
3. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, అంబేడ్కర్ విషయంలో బీజేపీకి కాంగ్రెస్ సర్టిఫికెట్ అవసరం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
4. మానవాళికి శాంతి సందేశం అందించిన ఏసు క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను తెలంగాణ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు.

---------------------------

**ఉప రాష్ట్రపతి**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఈ రోజు మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని తునికి కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రకృతి, సేంద్రీయ రైతుల సమ్మేళనంలో ఉప రాష్ట్రపతి పాల్గొన్నారు. సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై దాదాపు వెయ్యి మంది రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా

సేంద్రీయ  వ్యవసాయంపై ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఉప రాష్ట్రపతి పరిశీలించారు. మెదక్ లోని ICARలో తన తల్లి కేసరి దేవికి గుర్తుగా ఉప రాష్ట్రపతి ఒక మొక్కను నాటారు.

**PTC**

-----------------------------

**CM – MEDAK**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు మెదక్ జిల్లాలో 192 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మెదక్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మెదక్ చర్చి 100 ఏళ్లు పూర్తి చేసుకుని గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందిందని అన్నారు. ప్రభుత్వ పథకాల్లో దళిత, గిరిజన, క్రైస్తవులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో కూడా ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. అంతకు ముందు ఏడుపాయల వన దుర్గామాత ఆలయంలో ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

**MIDDAY**

----------------------------

**KISHAN REDDY**

డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ ను, రాజ్యాంగ సూత్రాలను బీజేపీ అవమానపరిచిందని కాంగ్రెస్ చేసిన ఆరోపణలను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా

విమర్శించారు. పురాతనమైన కాంగ్రెస్ పార్టీ పలు సందర్భాల్లో రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచిందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని గురించి గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీ కాలంలో పలువురు రాజకీయ నాయకులను, పాత్రికేయులను జైళ్లలో పెట్టడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని అవహేళన చేసిందని కిషన్ రెడ్డి అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవంలో మాట్లాడుతూ అన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, అంబేడ్కర్ విషయంలో బీజేపీకి కాంగ్రెస్ సర్టిఫికెట్ అవసరమే లేదని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు అంబేడ్కర్ ను కాంగ్రెస్ ఓడించిందని, కేంద్రమంత్రిగా అంబేడ్కర్ చేత రాజీనామా చేయించిన ఘనత జవహర్ లాల్ నేహ్రూకు దక్కుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి అధ్యక్షతన ఈ సాయంత్రం బీజేపీ కార్యాలయంలో సుపిరపాలన దినోత్సవం జరిగింది. కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**DESK**

--------------------------

**VAJPAYEE**

మాజీ ప్రదానమంత్రి, భారత రత్న అరల్ బీహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలు తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ ప్రధానిగా వాజ్ పేయి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిభిరాలు, ర్యాలీలు ఇతర సేవ కార్యక్రమాలు జరిగాయి. హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర శాఖ కార్యలయంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాజ్య సభ

సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ వాజ్ పేయి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. బీజేపీ యువ మోర్చ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పైన ఉన్న అంబేద్కర్ విగ్రహం నుంచి బీజేపీ కార్యలయం వరకు ర్యాలీ నిర్వహించారు. రక్త దాన శిభిరంలో పలువురు రక్తదానం చేశారు.

**DESK**

------------------------

**HYDRA**

హైదరాబాద్ నగరంలో చెరువుల పరిరక్షణకు హైడ్రా కొత్త ప్రణాళికను విడుదల చేసింది. చెరువులను పరిరక్షించేందుకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఈ విషయమై ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ ప్రకాష్ చౌహన్, డిప్యూటి డైరెక్టర్ శ్రీనివాస్ లతో చర్చలు జరిపారు. సంస్థ ఉపగ్రహ్ సాంకేతికత సహాయంతో నగరంలో చెరువుల ఫుల్ ట్యాంక్ లెవల్స్, బఫర్ జోన్స్ తో పాటు వరదలకు గురయ్యే ప్రాంతాలను గుర్తిస్తామని రంగనాథ్ తెలిపారు.

**DESK**

-----------------------

**PM SVAMITVA**

స్వామిత్వ పథకం లబ్దిదారులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎల్లుండి శుక్రవారం సుమారు 50 లక్షల ప్రాపర్టీ కార్డులను అందజేయనున్నారు. పథకం లబ్ధిదారులతో ప్రధానమంత్రి సంభాషించనున్నారు. ఈ పథకం కింద లబ్దిదారులకు హక్కు పత్రాలను అందజేస్తారు. ఈ భూమి సొంతదారులు తమ ఆస్తిపత్రాల ద్వారా

రుణాలు పొందవచ్చని అంతేకాకుండా ఆస్తి సంబంధమైన వివాదాలు తగ్గించుకోవచ్చని పంచాయతీ రాజ్ శాఖ తెలిపింది.

**NSD**

----------------------------

**CHRISTMAS**

మానవాళికి శాంతి సందేశమిచ్చిన ఏసు క్రీస్తు జన్మదినం, క్రిస్మస్ పండుగను తెలంగాణ వ్యాప్తంగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ప్రజలు తమ ఇళ్లను పేపర్ స్టార్, క్రిస్మస్ ట్రీలతో అలంకరించారు. పుష్పగుచ్చాలను బహుమతులను ఇచ్చిపుచ్చుకున్నారు. చర్చిల్లో ప్రత్యేక క్రిస్మస్ సేవలు ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో ఉన్న ప్రధాన చర్చిల్లో జరిగిన ప్రార్థనల్లో వేలాది మంది క్రైస్తవులు పాల్గొన్నారు. ఏసు క్రీస్తు జననం, జీవితంలోని ప్రధాన ఘట్టాలు ప్రతిబింభించే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

**DESK**

-----------------------------

**KOMATI REDDY**

నల్గొండ ప్రధాన ఆసుపత్రిలో ఉన్న నవజాత శిశువు ఆరోగ్య విభాగంలో తమ ఆధ్వర్యంలోని ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 30 లక్షల రూపాయల ఖర్చుతో అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి

వెంకట్ రెడ్డి చెప్పారు. ఆసుపత్రిలో ఈ రోజు ఆయన ఆ విభాగాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నవజాత శిశువులకు పంచకామెర్లు, తక్కువ బరువు, శిశువులకు తల్లిపాలివ్వలేకపోవడం వంటి సమస్యల నివారణకు విభాగంలో పరికరాలు దోహదం చేస్తాయని తెలిపారు.

**PTC-NLG**

----------------------------

**STAMPED - HELP**

సంధ్య థియేటర్ తొక్కిసలాట బాధిత కుటుంబానికి పుష్ప2 చిత్రబృందం ద్వారా 2 కోట్ల రూపాయల సహాయం అందిస్తున్నట్లు నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న బాలుడు శ్రీతేజ్ ను ఆయన ఈ రోజు పరామర్శించారు. మీడియతో మాట్లాడుతూ.. అల్లు అర్జున్ తరపున కోటి రూపాయలు, పుష్ప 2 నిర్మాతల తరపున 50 లక్షల రూపాయలు, సినిమా దర్శకుడు సుకుమార్ తరపున 50 లక్షల రూపాయలు అందజేస్తున్నట్లు అల్లు అరవింద్ వివరించారు. చెక్కులను ఎఫ్డీసీ చైర్మన్ దిల్ రాజుకు ఆయన అందజేశారు.

**DESK**

-------------------------------

**POLICE**

హైదరాబాద్ లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై సోషల్ మీడియాలో ఎవరైన తప్పుడు సమాచారం పోస్ట్ చేస్తే కఠిన చర్యలు

తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఉద్దేశ పూర్వకంగా పోలీస్ శాఖను విమర్శించే పోస్టులను తీవ్రంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఎవరి దగ్గరైనా ఆధారాలు, అదనపు సమాచారం ఉంటే పోలీసులకు అందించాలని కోరారు.

**DESK**

--------------------------

**SUSPEND**

యాదాద్రి భువనగిరి జిల్లాలో బాలామృతాన్ని పక్కదారి పట్టించారన్న ఆరోపణపై పలువురు అంగన్ వాడీ టీచర్లను కలెక్టర్ హనుమంతరావు సస్పెండ్ చేశారు. యాదగిరి గుట్ట మూడవ సెంటర్, మంతపురి, పుట్టగూడెం, మోత్కూర్ 7 అంగన్ వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న అంగన్ వాడీ టీచర్లను సస్పెండ్ చేశారు.

**PTC-YDB**

-----------------------------------

**WATER**

శ్రీరాం సాగర్ పరిధిలోని కాకతీయ కెనాల్ కు యాసంగి పంటల కోసం అధికారులు నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం 3 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు గుప్తా తెలిపారు. త్వరలోనే నీటని 5 వేల 500 క్యూసెక్కులకు పెంచనున్నట్లు ఆయన తెలిపారు.

**PTC-MNCL**

-------------------------------

**COTTON**

ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్, సిర్పూర్, కౌటాల, జైనూర్ జిన్నింగ్ మిల్లులలో పత్తి, పత్తి గింజల నిల్వలు ఎక్కువ అయినందున నేటి నుండి ఈనెల 29 వరకు ఐదు రోజులపాటు పత్తి కొనుగోలు ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసినట్టు జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్ తెలిపారు. ఈ ఐదు రోజులు ఎవరు కూడా పత్తిని దళారులకు అమ్మి నష్టపోవద్దని ఆయన సూచించారు.

**PTC-ASFD**

-------------------------------

**WEATHER**

హైదరాబాద్ తో సహా తెలంగాణలోని పలు చోట్ల గత రాత్రి నుంచి ఒక మాదిరి వర్షం కురిస్తోంది. రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, యాదాద్రి భువనగిరి మొదలైన జిల్లాల్లో ఈ రోజు వర్షాలు పడ్డాయి. రాగల 24 గంటల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మాదిరి వర్షం పడుతుందని వాతావరణ కేంద్రం తెలిపింది.

**DESK**

-----------------

**CM- MEDAK:** Chief Minister Revanth Reddy today launched several development programs worth ₹192 crore in Medak district. He also participated in Christmas celebrations at the Medak Church. Speaking on the occasion, he noted that the Medak Church, which has completed 100 years, has gained recognition as a magnificent place of worship. The Chief Minister emphasized that the government schemes are giving priority to Dalits, tribals, and Christians, and assured that preference would be given to them in the allocation of Indiramma houses.Earlier, the Chief Minister performed special prayers at the Yedupayala Vana Durga matha Temple, offering silk garments to the goddess. PCC President Mahesh Kumar Goud, Ministers Damodar Rajanarsimha, Konda Surekha, and Ponguleti Srinivas Reddy accompanied the Chief Minister. (MID DAY) 11

**STAMPED- HELP:** Producer Allu Aravind has announced an ex-gratia of Rs 2 crore to the family of the victims of sandhya theatre stampede. He also visited the boy Sreetej, who is undergoing treatment at KIMS Hospital. Speaking to the media, Aravind said, Allu Arjun has donated Rs 1 crore, the producers of Pushpa 2 will give Rs 50 lakh and director Sukumar will give Rs 50 lakh. Aravind handed over the cheques to FDC chairman Dil Raju.(DESK) 6

**HYDRAA:** Hyderabad Disaster Response Assets Monitoring and Protection Agency (HYDRAA) has unveiled a new plan to protect lakes in the city. HYDRAA commissioner Ranganath disclosed that the agency is going to use the National Remote Sensing Centre (NRSC) to protect lakes. He held discussions with NRSC director Prakash Chauhan and deputy director Srinivas in this regard. The satellite technology of NRSC will be used to identify Full Tank Levels (FTL), buffer zones, and potential flood-prone areas.(DESK) 7

**POLICE:** Police have warned of strict action against anyone who posts false information on social media about the stampede at Sandhya Theatre in Hyderabad. He made it clear that posts that deliberately criticise the police department will be

taken seriously. They asked if Ianyone has any evidence or additional information regarding the incident, they should be given to the police.(MID DAY) 5



**DANAKISHORE:** ACB officials have recorded the statement of the complainant and principal secretary of municipal administration Dana Kishore in the Formula E-Race case. Based on this, the ACB is likely to issue notices to BRS executive president and former minister Taraka Rama Rao and former special chief secretary (municipal administration) Arvind Kumar. On October 18 this year, Dana Kishore had lodged a complaint with the ACB alleging that the money was paid to a foreign company in violation of rules for conducting the Formula E-race. (MID DAY) 8

**SUSPEND:** Yadadri Bhuvanagiri District Collector Hanumantha Rao has suspended several anganwadi teachers for allegedly misappropriating Balamrutham in the district. Anganwadi teachers working in yadagiri gutta third centre, mantapuri, puttagudem and motkur seven anganwadi centres have been suspended.(PTC-YDB) 5

**PM SVAMITVA:** Prime Minister Narendra Modi will distribute over 50 lakh property cards under the SVAMITVA scheme on Friday. Modi will also interact with beneficiaries of the scheme. Under the scheme, a record of rights will handed to every property owner in inhabited areas. The Ministry of Panchayati Raj said that the SVAMITVA Scheme will help these landowners acquire credit by enabling monetization of their properties and reduce property related disputes.(NSD) 6

**HOUSES:** Housing Minister Ponguleti Srinivas Reddy announced that the construction of Indiramma houses in the state would begin by Sankranti. He stated that the survey of 32 lakh applicants for Indiramma houses across the state has been completed. The minister also revealed plans to launch a dedicated website and toll-free number for the housing scheme soon. To oversee the construction, 33 project directors of Executive Engineer rank have been appointed for the 33 districts. The minister emphasized that at least 20 lakh houses would be built over the next four years, with an annual target of 4.5 lakh houses. (DESK) 8



**XMAS- MDK:** The centenary Christmas celebrations are being held grandly at the Medak Church, the second-largest church in Asia. The Christmas festivities began at 4:30 AM with the early morning worship service. Following the church's tradition, a ceremonial procession of the cross was carried out and installed. In-charge Bishop Reuben Mark delivered the divine message, wishing for the blessings of Lord Jesus to be upon all of humanity.)PTC-MDK)

**VAJPAYEE:** The centenary birth anniversary of former Prime Minister and Bharat Ratna Atal Bihari Vajpayee was celebrated grandly across Telangana today. Tributes were paid to Vajpayee by garlanding his portraits in various locations, recalling his contributions as Prime Minister to the nation.On this occasion, blood donation camps, rallies, and other service programs were organized. At the BJP state office in Hyderabad, Union Ministers Kishan Reddy, Bandi Sanjay, and Rajya Sabha MP Dr. Laxman paid floral tributes to Vajpayee's portrait. The BJP Yuva Morcha organized a blood donation camp, and a rally was conducted from

the Ambedkar statue at Tank Bund to the BJP office, with participation from Kishan Reddy, Dr. Laxman, and others.(DESK) 10

**CHRISTMAS:** Christmas is being celebrated across telangana to mark the birth of Jesus Christ who spread message of peace to the mankind. On the occasion, people decorate their houses by putting a Christmas tree, illuminated paper star, Holly wreaths and exchange gifts. Churches are organising special Christmas services and events. A Christmas tree installed near the Hyderabad Secretariat by the government has become a special attraction. Thousands of Christian devotees have attended Christmas prayers at major churches in the twin cities. Under the auspices of Christian organizations, various cultural programs are being showcased, depicting the birth and life of Christ. On this occasion, the state Governor Jishnu Dev Verma and and Chief Minister Revanth Reddy extended their greetings to the people.(DESK) 11

**SEIZED:** At the Kamareddy railway station, Excise and Railway Police seized 100 kilograms of black jaggery during inspections on the Devagiri Express heading to Secunderabad. Excise CI Vijay Kumar stated that the individuals responsible for transporting the jaggery and its destination are yet to be identified. (PTC-RS) 4



**COTTON:** Asifabad District Marketing Officer Ashwak Ahmad announced that the cotton procurement process in the ginning mills of Asifabad, Kagaznagar, Sirpur, Koutala, and Jainoor has been temporarily halted for five days, from today until the 29th of this month, due to high storage of cotton and cotton seeds. He advised farmers not to sell their cotton to middlemen during this period to avoid losses.(PTC-ASFD) 5

**KISHAN REDDY:** Taking exception to Congress attacking BJP for allegedly hurting Constitutional principles and insulting B R Ambedkar, Union Coal

Minister G Kishan Reddy said it was the grand old party which had insulted the chief architect of the Constitution on various occasions. Congress talks big about democracy, but it trampled upon the spirit of democracy and the Constitution during the Emergency by putting several political leaders and journalists in jail, he said, while speaking at the birth centenary celebrations of former Prime Minister Atal Bihari Vajpayee in Hyderabad. He said that BJP does not need Congress certificate on democracy, Constitution and Ambedkar. Congress had insulted Babasaheb Ambedkar on every occasion. Congress defeated him when he contested elections. The credit for making him resign as minister goes to Jawaharlal Nehru, he said.(DESK) 12

**WEATHER:** Some parts of telangana including Hyderabad witnessed moderate rains since last night Rangareddy, Medchal-Malkajgiri, Yadadri Bhuvanagiri, and other districts received rainfall today. Met office stated that light to moderate rain will continue in several parts of the state during next 24 hours. (DESK) 4

**KOMATIREDDY:** Minister for Roads and Buildings, Komatireddy Venkat Reddy, announced that advanced facilities worth ₹30 lakh have been established at the Neonatal Care Center in Nalgonda Government General Hospital through the Pratheek Foundation. The minister inaugurated the newly established neonatal care center at the hospital today. Speaking to the media after the inauguration, the minister explained that the newly installed equipment would help address various neonatal issues such as:Jaundice in newborns, Low weight, Inability of mothers in breastfeeding to their infants.(PTC-NLG) 8



**WATER:** Officials have released irrigation water from the Sriram Sagar Reservoir to the Kakatiya Canal for the Yasangi crop season. Project supervising engineer

Srinivasa Rao Gupta stated that 3,000 cusecs of water are currently being released, which will soon be increased to 5,500 cusecs.(PTC-MCRL) 4

**VICE PRESIDENT (URDU):** Vice President Jagdeep Dhankhar visited the Krishi Vigyan Kendra in Tuniki, Koudipally Mandal, Medak district today. He participated in a gathering of organic and natural farmers at the center. The Vice President interacted with nearly 1,000 farmers about organic and natural farming methods. During the visit, he also inspected the stalls set up to promote organic farming.(PTC-MDK) 5

**HEADLINES**

1. Vice President Jagdeep Dhankhar visited the Krishi Vigyan Kendra in Tuniki, Koudipally Mandal, Medak district today.
2. Chief Minister Revanth Reddy said that priority is being given to Dalits, Tribals and Christians in government schemes.
3. Union minister G Kishan Reddy said that BJP does not need Congress certificate on Democracy, Constitution and Ambedkar.
4. Christmas is being celebrated across Telangana to mark the birth of Jesus Christ who spread message of peace to the mankind.

**ORDER**

VICE PRESIDENT – CM MEDAK – KISHAN REDDY – VAJPAYEE – HYDRAA – PM SVAMITVA

**BREAK**

CHRISTMAS – XMAS MEDAK – KOMATIREDDY – SEIZED – STAMPED HELP – POLICE – SUSPEND – COTTON – WATER – DANAKISHORE - WEATHER – OTHER ITEMS IF ANY…